క్లుప్తంగా

ఆలయానికి విరాళం



భిక్కనూరు: దక్షిణకాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన గంగెల్లి జగదీశ్వర్–ఉమారాణి, వీరప్రసాద్–మానికలు రూ.50 వేలను గురువారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులను ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, డైరెక్టర్ బస్వయ్య, పూజారి సిద్ధగిరిశర్మలు ఉన్నారు.

చెక్కు అందజేత



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద గురువారం ట్రాన్స్‌కో ఏడీ రామకృష్ణ చేతుల మీదుగా రూ.7 వేల విలువైన చెక్కును అందజేశారు. మంగ్లూర్ గ్రామానికి చెందిన సుంకరి సాయిలు మేక గతేడాది కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. కరెంట్ షాక్‌తో మేక మృతి చెందడంతో బాధితుడు ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేకకు పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదించడంతో ట్రాన్స్‌కో అధికారులు రూ.7 వేలు నష్ట పరిహారంగా మంజూరు చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణ్, నాయకులు గైని.రమేష్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని బంజపల్లి, బూర్గుల్ గ్రామ పంచాయతీల్లో గురువారం భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కార్మికులు అనారోగ్యాల బారిన పడకుండా వైద్య పరీక్షలు చేస్తున్నామని సీఎస్‌సీ జిల్లా మేనేజర్ అంగోత్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో మేస్త్రీల సంఘం ఇన్‌చార్జి సాయిబాబా, వడ్ల రాజు, లింగం, సాయిరాం పాల్గొన్నారు.

పాదయాత్ర



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని తెలంగాణ పండరీపూర్‌గా పేరుగాంచిన బైరాపూర్ విఠల్ రుక్మిణీ మందిరానికి అన్నారం గ్రామస్తులు పాదయాత్రగా బయలుదేరారు. గ్రామస్తులు తొలి ఏకాదశిని పురస్కరించుకుని భజనలు కీర్తనలు చేస్తూ వెళ్లారు. ఈకార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి రూరల్ : చిన్నమల్లారెడ్డిలో ఉప్పల మున్నూరు కాపు సంఘం కల్యాణ మండపం ప్రహరీ నిర్మాణానికి గురువారం బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయకుడు సాయిచంద్‌కు కొవ్వొత్తులతో నివాళి



భిక్కనూరు: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గాయకుడు సాయిచంద్‌కు బస్వాపూర్‌లో గురువారం రాత్రి ఘన నివాళులర్పించారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్ర గోపాల్, రైతుసమన్వయ సమితి జిల్లా సభ్యుడు మల్లేశ్ మల్లారెడ్డి, నాయకులు మద్ది స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాసులకు వేళాయె..!

- ఇదివరకే తెరుచుకున్న పాఠశాలలు, కళాశాలలు
- విద్యార్థులకు బస్‌పాసుల పంపిణీ
- 20 కిలోమీటర్ల లోపు ప్రయాణానికి ఉచిత పాసులు

బాన్సువాడ: జిల్లాలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై తరగతులు కొనసాగుతున్నాయి. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి, పట్టణాల్లో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు వచ్చి వెళ్తుంటారు. ఈ మేరకు విద్యార్థులకు బస్‌పాస్‌లు అందించేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో ఉన్న కామారెడ్డి, బాన్సువాడ డిపో పరిధిలో ఇప్పటికే ఉచిత, రాయితీ బస్‌పాస్‌ల పంపిణీ ప్రారంభించారు. గతేడాది బాన్సువాడ డిపో పరిధిలో 12 ఏళ్లలోపు బాలురకు 2,777 బస్‌పాస్‌లు, 18 ఏళ్లలోపు ఉన్న బాలికలకు 2,150 ఉచిత బస్ పాస్‌లను అందించారు. బాన్సువాడ బస్‌డిపో పరిధిలో గతేడాది 22,159 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లను జారీ చేశారు. ఈ ఏడాది ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

డీడీలు తీయాలి..

ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల బస్‌పాస్‌ల కోసం ఆర్టీసీ పేరిట డీడీలు తీయాల్సి ఉంటుంది. 500 మంది విద్యార్థులున్న పాఠశాలలు రూ.1000, వెయ్యిలోపు విద్యార్థులు ఉంటే రూ.1500, ప్రైవేటు జూనియర్ కళాశాలలు రూ.4 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఇది మినహాయింపు ఉండగా ప్రైవేటు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రుసుము చెల్లించాల్సి ఉంటుంది.



బాన్సువాడలో బస్‌పాస్ కౌంటర్ వద్ద విద్యార్థులు

ఉచిత పాసుల కోసం దరఖాస్తు చేసుకోండిలా..

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 12 సంవత్సరాల లోపు బాలురు, పదో తరగతిలోపు చదివే బాలికలు 20 కిలోమీటర్ల వరకు ఉచితంగా ప్రయాణించేలా ఆర్టీసీ బస్‌పాసులు అందజేస్తోంది. అర్హులైన విద్యార్థులు, పాఠశాల నుంచి బోనఫైడ్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫొటో తీసుకువచ్చి డిపోలో అందజేసి బస్‌పాస్‌లు పొందవచ్చు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 12 ఏళ్లు పైబడిన విద్యార్థులకు ఆర్టీసీ రాయితీ కూడిన బస్‌పాసులు అందజేస్తోంది. 35 కిలోమీటర్ల లోపు ప్రయాణించేందుకు అనుమతించగా ఈ పాస్‌లకు కిలోమీటర్ల ప్రకారం రాయితీ ఇస్తూ చార్జీలు వసూలు చేస్తారు. గుర్తింపు కార్డు కోసం మరో రూ.50 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

సద్వినియోగం చేసుకోండి

ఆర్టీసీ అందజేస్తున్న ఉచిత, రాయితీ బస్‌పాస్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. పన్నెండేళ్ల లోపు విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లతో పాటు 35 కిలోమీటర్ల వరకు రాయితీ బస్‌పాస్‌లను అందజేస్తున్నాం. విద్యార్థులు బస్‌పాస్‌లను వినియోగించుకుంటూ మంచిగా చదువుకోవాలి.

– సదాశివ్, ఆర్టీసీ డీఎం బాన్సువాడ

ఘనంగా తొలి ఏకాదశి



కామారెడ్డి గీతా భవనంలో జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీరామకోటి జప లిఖిత ప్రచారకుడు కృష్ణానంద స్వామి

జిల్లా వ్యాప్తంగా గురువారం తొలి ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలైంది. ఈ సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు విరమించి పిండి వంటలు ఆరగించారు. ప్రతీ ఏటా మృగశిర కార్తె తర్వాత వచ్చే తొలి పండుగ ఏకాదశి. ఈ తొలి ఏకాదశి నుంచి తెలుగు వారి పండుగలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ చల్లగా ఉండాలని వేడుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



పెద్దకొడప్‌గల్ పాపనేశ్వర ఆలయంలో పూజలు



ఎల్లారెడ్డిరూరల్: విఠలేశ్వరుడి ఆలయంలో..



మాచారెడ్డి: చుక్కాపూర్‌లో సుదర్శన హోమం



తాడ్వాయి: శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ



సదాశివనగర్ విఠలేశ్వరాలయంలో..

తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ



మద్నూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నేత గోవిందరాజు



తుబ్దల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

మద్నూర్: తెలంగాణాలో బీజేపీకి ప్రజాదరణ లభిస్తోందని తమిళనాడు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సీనియర్ నాయకులు గోవిందరాజు జ్యోతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ కార్యక్రమంలో భాగంగా మండల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు తనకు అప్పగించారని తెలిపారు. వారం రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలను పర్యటించి బూత్‌లను పటిష్టం చేయడంతో పాటు బూత్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, తుకారం, తమ్మేవార్ అజయ్, యాదవ్‌రావ్, అనిల్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్): బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరు గమనించాలని కేరళకు చెందిన విస్తారక్ సుమతి తెలిపారు. గురువారం తుబ్దల్ గ్రామంలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళకు చెందిన విస్తారక్ సుమతి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని మంచి పథకాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ నేతలు అంజని, రమగౌడ్, నాయకులు రవి పాల్గొన్నారు.

ప్రారంభమైన అర్ధచాతుర్మాస వ్రతం



గీతా మందిరంలో భజనలు చేస్తున్న భక్తులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి శ్రీకృష్ణ గీతా మందిరంలో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా గురువారం ఉదయం కాషాయజెండా ఆవిష్కరించి 41వ ఏకచాత్వరింశ శ్రీఅర్ధ చాతుర్మాస మహావ్రతం ప్రారంభించారు. శ్రీగీతా తత్వార్థ జ్ఞాన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 27 వరకు జ్ఞాన చైతన్యానంద స్వామీజి ప్రతిరోజు ఉదయం సాయంత్రం మహాభారతం(శాంతి పర్వం) ప్రవచనాలు, ఆధ్యాత్మిక ధార్మికోపన్యాసాలుంటాయని ప్రతినిధులు తెలిపారు. ఆలయ ప్రతినిధులు పాత అశోక్, అర్వపల్లి రమేష్, సుదర్శన్, పార్శి లక్ష్మీపతి, అంజయ్య, పాత వెంకటేశం, డి.కృష్ణమూర్తి, శ్రీరామకోటి జపలిఖిత ప్రచారకులు కృష్ణనందస్వామి పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్



మహమ్మద్‌నగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు

జిల్లా వ్యాప్తంగా గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని ముస్లింలు పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



దోమకొండలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు



ఎల్లారెడ్డిలో నమాజు చేస్తున్న ముస్లింలు



దేవునిపల్లి మసీదులో..



పిట్లం ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై విజయ్ కొండ



నాగిరెడ్డిపేటలో ..



తాడ్వాయి మండలం చందాపూర్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..



లింగంపేట ఈద్గాలో..



మద్నూర్: కోడిచిరలో ..



సదాశివనగర్: పద్మాజీవాడిలో

రోడ్లపైనే కూరగాయల విక్రయాలు

- ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీచౌక్‌లో రోడ్డుపైనే కూరగాయలను విక్రయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డుపై కూరగాయల విక్రయాల వల్ల వచ్చి పోయే వారితో పాటు మార్కెట్‌కు వచ్చే బియ్యం, పప్పు, పిండి, రవ్వ, మంచినూనెకు సంబంధించిన లారీలు, ఆటోలతో పాటు మార్కెట్ నుంచి వెళ్లే వాహనాలతో మార్కెట్ కిక్కిరిసి పోయి రాక పోకలకు ఇబ్బందిగా మారుతోందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం సమయంలో మార్కెట్‌లో నుంచి రావాలంటేనే చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. కూరగాయల మార్కెట్‌ను కొన్ని రోజుల పాటు వారాంతపు సంతకు తరలించడంతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, మళ్లీ కూరగాయలు విక్రయించే వారు వీక్లీ మార్కెట్ నుంచి గాంధీచౌక్‌లోకి వచ్చి కూర్చుండడం వల్ల తిరిగి అదే పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు, మున్సిపల్ సిబ్బంది కూరగాయల విక్రయదారులపై జరిమానాలు విధించినా వారు పట్టించుకోకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మార్కెట్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీచౌక్‌లో రోడ్డుపైనే కూరగాయలను విక్రయిస్తున్న దృశ్యం

మార్కెట్‌ను తరలిస్తాం

ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీ చౌక్‌లో కూరగాయల విక్రయాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది. సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తి కాగానే కూరగాయల విక్రేతలను మార్కెట్‌లోకి పంపతాం.

– జగ్జీవన్, మున్సిపల్ కమిషనర్, ఎల్లారెడ్డి

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రామారెడ్డి: రెడ్డిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో గజ్జెలమ్మ తోటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి, సర్పంచ సునందన, ఎంపీటీసీ గర్గుల రాజాగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లా బాలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రావు, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు వడ్ల లింబాద్రి, రామారెడ్డి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బుచ్చి రెడ్డి, రామడుగు హన్మాండ్లు, నాగులపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు పోడు భూములకు పట్టాల పంపిణీ

లింగంపేట(ఎల్లారెడ్డి): మాలోత్ సంగ్యా నాయక్ తండాకు చెందిన పలువురు పోడు భూముల రైతులకు శుక్రవారం పట్టాలు ఇవ్వనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కొంత కాలంగా పోడు భూములను గిరిజనులు సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా పోడు భూములకు పట్టాలు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

భిక్కనూరు: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి గురువారం తెలిపారు. ఆగస్టు 1న ఉదయం 11 గంటలకు ఎంపీసీ, బైపీసీలో ప్రవేశం కోసం ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు నేరుగా కళాశాలకు రాగలరని కోరారు. మార్కుల మెమో, టీసీ తీసుకు రావాలన్నారు.

రామారెడ్డిలో యోగా శిక్షణ



యోగాసనాలు వేస్తున్న స్థానికులు

రామారెడ్డి (ఎల్లారెడ్డి): రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న యోగ శిక్షణ శిబిరంలో యువత, వయోవృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు వేస్తున్నారు. గురువారం యోగా గురువు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగాసనాలు వేశారు. అనంతరం యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు.

ఒంటి కాలిపై నిలబడి నిరసన



కాచాపూర్‌లో నిరసన తెలుపుతున్న ముస్లింలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ కెమికల్ ఫ్యాక్టరీ విడుదల చేసే వ్యర్థాల నుంచి కాపాడాలంటూ కాచాపూర్‌లో ముస్లింలు ఒంటి కాలిపై నిలబడి గురువారం నిరసన తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షా శిబిరంలో కూర్చుని తమ నిరసనను తెలిపారు. కాచాపూర్ గ్రామాన్ని కాపాడాలంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వీరికి వీడీసీ అధ్యక్షుడు మైపాల్, ప్రతినిధులు అనిల్, సింగం శ్రీనివాస్, బాల్‌రాజు, తదితరులు సంఘీభావం తెలిపారు.

రోడ్డు మధ్యలో గుంత.. తీరని చింత



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గుంత

నస్రుల్లాబాద్ (బాన్సువాడ): మండల కేంద్రంలో బాన్సువాడ–బోధన్ ప్రధాన రహదారిపైన ఏర్పడిన గుంతతో వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గుంతను పూడ్చే ప్రయత్నం చేయకుండా వేల సంఖ్యలో వెళ్లే ప్రధాన రహదారిపైన బారి కేడ్లను ఏర్పాటు చేశారు. దీనితో రోడ్డుపై నుంచి వెళ్లే బస్సులు, లారీలు రోడ్డు కిందకు దిగి వెళ్తున్నాయి. అధికారులు స్పందించి త్వరగా గుంతను పూడ్చే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.